### అధికారులు విస్తృత తనిఖీలు ..

వర్ధన్నపేట, అక్టోబర్ 16 : ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఎన్నికల అధికారులు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఓటర్లను పార్టీల అభ్యర్థులు, నాయకులు ప్రలోభాలకు గురి చేయకుండా విస్తృతంగా పర్యటన చేస్తూ అనుమానం ఉన్న వారి ఇండ్లను, వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ప్రధానంగా గ్రామాల నుంచి కూడా ఇతర ప్రాంతాలకు వెళ్తున్న వాహనాలను ఆపి తనిఖీలు చేస్తున్నారు. ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే గ్రామాలకు వెళ్లి తనిఖీలు చేస్తున్నారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లిన సమయంలో ప్రజాప్రతినిధులు, పార్టీల ముఖ్య నాయకులకు ఎన్నికల నియమావళిని వివరిస్తూ గ్రామాల్లో ఎలాంటి తప్పుడు విధానాలకు పాల్పడవద్దని సూచనలు చేస్తున్నారు.

### డివిజన్ల బాధ్యులు బాధ్యతగా పనిచేయాలి

వర్ధన్నపేట, అక్టోబర్ 16 : వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని డివిజన్ల బీఆర్‌ఎస్ బాధ్యులు ఎమ్మెల్యే అరూరి రమేశ్ వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించేలా బాధ్యతగా పని చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు సిలువేరు కుమారస్వామి, కౌన్సిలర్ తుమ్మల రవీందర్ కోరారు. మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన డివిజన్ బాధ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని సూచించారు. అలాగే గతంలో కంటే ప్రస్తుతం వర్ధన్నపేట పట్టణం ఏవిధంగా అభివృద్ధి చెందిందనే విషయాన్ని ప్రజలకు సమగ్రంగా వివరించాలని సూచించారు. గ్రామ పంచాయతీగా ఉన్న వర్ధన్నపేటను ఎమ్మెల్యే రమేశ్ సీఎం కేసీఆర్ సహకారంతో మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే రమేశ్‌ను గెలిపిస్తే వర్ధన్నపేట పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలని వారు కోరారు. పార్టీ నాయకులు సోమనాథం, భాస్కర్, మహేందర్, నవీన్, కుమారస్వామి, అశోక్, గద్దం కుమారస్వామి, కే భాస్కర్, క్రాంతి పాల్గొన్నారు.

### ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో సీటు పొందిన ఆర్డీఎఫ్ విద్యార్థికి అభినందనలు

పర్వతగిరి, అక్టోబర్ 16 : కల్లెడ వనిత అచ్యుత పాయ్ జూనియర్ కళాశాలలో బీపీసీ పూర్తి చేసిన వీ ఉజ్వల 974 మార్కులు సాధించి ఎంసెట్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వ్యవసాయ యూనివర్సిటీ పరిధిలోని వరంగల్ వ్యవసాయ కళాశాలలో క్యాంపస్‌లో అడ్మిషన్ పొందిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆర్డీఎఫ్ కళాశాల విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్‌కు పెద్దపీట వేస్తున్నట్లు, కళాశాలలో నిత్యం విద్యార్థుల కోసం పరితపిస్తూ వారికి మంచి బోధనను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం ఏవో ఏకాంబరం, శ్రీలత, శ్రీరాం, మూర్తి, అశోక్, మహేందర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్, దేవేందర్, సత్యనారాయణ, నాగరాజు, మహేశ్, మౌనిక, కమలేశ్ అభినందించారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

పర్వతగిరి, అక్టోబర్ 16 : మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన చెవుల పెల్లి సుమన్ కరోనాతో గతేడాది మృతి చెందిన క్రమంలో గ్రామస్తులు యువకులు తోచిన మేరకు సాయం అందించిన డబ్బులను పోగు చేసి, వారి కుటుంబానికి లక్ష బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, బాండు కాగితాలను సోమవారం వారికి అందించినట్లు సర్పంచ్ గటిక సుష్మా మహేశ్ తెలిపారు. మృతుడు సుమన్ భార్య ఉష, కుమారుడి పేరున డబ్బులను బ్యాంకులో వేసి సాయం అందించడంపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

### 'బ్రహ్మచారిణి' అలంకరణలో ఐనవోలు భ్రమరాంబికాదేవి

ఐనవోలు, అక్టోబర్ 16 : జానపదుల సంస్కృతి సంప్రదాలకు పెట్టింది పేరుగా నిలిచే ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలోని ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబికాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం భ్రమరాంబికాదేవి 'బ్రహ్మచారిణి' అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగలో ఉప ప్రధాన అర్చకులు రవీందర్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే సుప్రభాతసేవ, విఘ్నేశ్వరపూజ, నిత్యాహ్నికం బాలానుష్టానములు చతుస్థానార్చనా, కుమారీ పూజలు వంటి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, ముఖ్య అర్చకులు శ్రీనివాస్, ఐనవోలు మధుకర్‌శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తమశర్మ, విక్రాంత్ జోష్శి, అర్చకులు నరేశ్‌శర్మ, శ్రీనివాస్, దేవేందర్ పాల్గొన్నారు.



ఐనవోలు: బ్రహ్మచారిణిగా ఐనవోలు భ్రమరాంబికాదేవి

### ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

పర్వతగిరి, అక్టోబర్ 16 : మండలంలోని పలు గ్రామాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చింతనెక్కొండ గ్రామంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా హితకారిణి స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. దైవ భక్తితో సమాజం ఉన్నతిని సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవి మాతా ఉత్సవ నిర్వాహకులు నర్సింహులు, యాకూబ్, రాజు, రత్నం పాల్గొన్నారు.

# అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### ఇంటింటా ప్రచారం చేసిన బీఆర్‌ఎస్ నాయకులు



హసన్‌పర్తి : సీతంపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హసన్‌పర్తి, అక్టోబర్ 16 : మండలంలోని సీతంపేట, పెంబర్తి, గంటూర్‌పల్లి గ్రామాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ గెలుపు కోసం బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బండి రజనీకుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రజనీకుమార్ మాట్లాడుతూ ఏ వార్డుకు ప్రచారానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను అధిక మెజార్టీతో గెలిపించు కుంటామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ జక్కు రమేశ్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు జనగాం శరత్, పెద్ది తిరుపతమ్మ-మల్లారెడ్డి, ఎంపీటీసీలు దీపిక, రజిత-చేరాలు, మండల యూత్ అధ్యక్షుడు మేక భగవాన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బీ సమ్మయ్య, రవీందర్, కే గోపికృష్ణ, సత్యపాల్‌రెడ్డి, రవి, సక్కుబాయి, సుగుణ, రమేశ్, రఘు, రాంరెడ్డి, పాపిరెడ్డి, నాగరాజు, సాంబయ్య, అశోక్ పాల్గొన్నారు.



కాశీబుగ్గలో..

### మేడారం సమ్మక్కకు ప్రత్యేక పూజలు..

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ గెలుపుకోసం గ్రేటర్ 65 డివిజన్ పరిధిలోని దేవన్నపేట బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పీ రాజు(మైకెల్) ఆధ్వర్యంలో మేడారం సమ్మక్కకు ప్రత్యేక పూజలు చేశారు. రాజు వెంట మడేలేశ్వర సంఘం అధ్యక్షుడు పొలెపెల్లి సాంబయ్య, రాజేంద్రప్రసాద్, కుమారస్వామి, శ్రీనివాస్, చంద్రశేఖర్, నాగరాజు, పెద్దిరెడ్డి, ప్రవీణ్, సుమన్, రమేశ్, గణేశ్, కరుణాకర్, శ్రీధర్, మణికంఠ, లల్లుబాబు పాల్గొన్నారు.

### సుందరయ్యనగర్‌లో..

కాశీబుగ్గ: గ్రేటర్ వరంగల్‌లోని సుందరయ్యనగర్‌లో సోమవారం గడప గడపకు బీఆర్‌ఎస్ నాయకులు తిరిగి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమం సుందరయ్యనగర్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జంగం రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జంగం రాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలోనే వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ విలీన గ్రామాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజల కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అభివృద్ధిని చూసి అరూరి రమేశ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఆజాం, రంగరాజు, విజయ, కొత్తపెల్లి అనిల్, ఎండీ సలీం, ఎల్లయ్య, జావీద్, శ్రావన్, సీహెచ్ ప్రశాంత్, సందీప్, రహీంలు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకులాలు అద్భుతాలకు వేదికలు

- విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ ఉప కార్యదర్శి ప్రమోద్‌కుమార్
- ముగిసిన 9వ జోనల్ క్రీడా పోటీలు



పోటీలను పరిశీలిస్తున్న డిప్యూటీ కార్యదర్శి ప్రమోద్‌కుమార్, ఉన్నతాధికారులు

రాయపర్తి, అక్టోబర్ 16 : రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల విద్యారంగంలో అనేక అద్భుతాల సాధనకు వేదికలుగా మారుతున్నాయని తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూషన్ సొసైటీ డిప్యూటీ సెక్రటరీ ప్రమోద్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో నాలుగు రోజులుగా చేస్తున్న తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇనిస్ట్యూషన్స్ 9వ స్థాయి స్పోర్ట్స్ మీట్ 2023-24 ముగింపు వేడుకలు ఆర్సీవో సూరినేని విద్యారాణి సారథ్యంలో సోమవారం ముగిశాయి. 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీల ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సోషల్‌వెల్ఫేర్ గురుకులాలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లు చెప్పారు. సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా కోట్లాది రూపాయలతో నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన పౌష్టికాహారం, నాణ్యమైన దుస్తులు, నిత్యావసర సామగ్రిని అందజేస్తున్నట్లు చెప్పారు. అంతేగాక విద్యార్థులందరికీ విద్యాబోధనతో పాటు విద్యాభ్యాసన క్రమంలో అనుబంధ కార్యక్రమాలైన ఆటల పోటీలు, క్విజ్, ల్యాబ్ టెస్టింగ్‌లు, గ్రంథాలయంలో పఠనాసక్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో సోషల్ వెల్ఫేర్ గురుకులంలో విద్యాభ్యాసం చేసిన పూర్ణ అతి చిన్న వయస్సులోనే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన వ్యక్తిగా చరిత్ర పుటల్లో స్థానాన్ని సంపాదించుకుని గురుకుల ఖ్యాతిని ఇనుమడింపజేసినట్లు ఆయన వివరించారు. జోనల్ క్రీడా పోటీల్లో భాగంగా 19 రకాల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆయన అభినందించి, పలు జిల్లాల డీసీవోలు సమ్మయ్య, ఉమామహేశ్వరీ, భిక్షపతితో కలిసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ క్రీడాపోటీల నిర్వాహకులు దేవీ సునీలా ప్రభ, డా.వెంకటేశ్వర్లు, దేవిప్రసాద్, మహ్మద్ నాజియాబేగం, ప్రభావతి, కళమ్మ, హేమ పాల్గొన్నారు.

## ప్రపంచ ఆహార దినోత్సవం..




మాట్లాడుతున్న ఉమేంద్ర

హసన్‌పర్తి, అక్టోబర్ 11 : ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకుని అనంతసాగర్‌లోని ఎస్సార్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌లో సేవ్ దీ ఫుడ్ విత్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (ఎస్‌ఎఫ్‌ఏటీ-2023)పైన ఒక రోజు నేషనల్ సింపోజీయం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సార్‌యూ ఛాన్సలర్ ఏ వరదారెడ్డి, పంజాబ్‌లోని ఖేతీ-విరాసత్ మిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమేంద్ర హజ్జరై మాట్లాడారు. శాస్త్రీయ సమాజంలో అభివృద్ధి చెందుతున్న అధునాతన ఆహార ఉత్పత్తి సాంకేతికను దృష్టిలో ఉంచుకొని వివిధ నిపుణుల మధ్య సమాచార మార్పిడికి ఈ సింపోజీయం ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. రోజు వారి ఆహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. డాక్టర్ అర్చనరెడ్డి, మహేశ్, సుదర్శనం, హెడ్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ తీట్ల సాధు పాల్గొన్నారు.

### అరూరి రమేశ్‌ను మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలి

వర్ధన్నపేట, అక్టోబర్ 16 : మూడో సారి కూడా ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించడం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి పిలుపునిచ్చారు. మండలంలోని అంబేద్కర్‌నగర్‌లో సోమవారం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సాగునీరు, తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడ్డారని, కానీ, ఎమ్మెల్యే అరూరి రమేశ్ గెలిచిన తర్వాత తొమ్మిదిన్నరేళ్లలో అన్ని గ్రామాలకు పుష్కలంగా సాగునీరు అందించినట్లు తెలిపారు. అంతేకాక మిషన్‌భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక దళితబంధు ద్వారా నిరుపేద కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదన్నారు. దీనికి తోడు ఆసరా పింఛన్లు, రైతుబీమా, రైతుబంధు, కల్యాణలక్ష్మి, తదితర పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం అందుతున్నదన్నారు. అంతేకాక రానున్న రోజుల్లో కూడా పేదలకు మరిన్ని సేవలు చేసేలా సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ ఎన్నికల మెనిఫెస్టోను తయారు చేసినట్లు వివరించారు. ప్రజలంతా మరోసారి అరూరి రమేశ్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కుమారస్వామి కోరారు. అంబేద్కర్‌నగర్ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌నగర్‌లో అరూరి రమేశ్‌కు జై కొడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు